స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఈఆర్

విశాలాంధ్ర - రణస్థలం : రణస్థలం మండలం కొండములగాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లంక శ్యామలరావు, దన్నాన సత్తిబాబు, దన్నాన స్వామినాయుడు, దన్నాన చిరంజీవి, కళాశాల ప్రిన్సిపల్‌గా ఎంపీడీవో ఈశ్వరరావు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉన్న చూపు పోయిందంటూ బాధితుడు లబోదిబో...

- ప్రభుత్వ ఆసుపత్రిలో రెండుసార్లు కంటి ఆపరేషన్లు ఫెయిల్
- ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటే అందుకే భయం.. భయం...
- ఆసుపత్రి వద్ద నిరసన.. సూపరెంటెంట్ సూర్యారావుకు బాధితుల ఫిర్యాదు.

విశాలాంధ్ర - టెక్కలి : కంటి ఆపరేషన్ చేసుకుంటే చూపు బాగా కనిపిస్తుందని ఆశపడితే... ఉన్న చూపు పోయిందని బాధితుడు లబోదిబోమంటున్నాడు. వివరాల్లోకి వెళితే... మండల కేంద్రంలోని టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి శాస్త్ర చికిత్స చేయించుకుంటే ఉన్న చూపు పోయిందని కోటబొమ్మాలి మండలం జర్జంగి గ్రామానికి చెందిన బాధితుడు జీరు ఎర్రయ్య, అతడి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఆస్పత్రిలో ఉన్న వైద్యులు పనితీరును నిరసిస్తూ బాధితుడు ఆస్పత్రి సూపరెంటెంట్ సూర్యారావు కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎర్రయ్య కుటుంబ సభ్యులు వివరాల మేరకు... గత ఏడాది నుండి ఎడమ కంటి సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నానని, నిరుపేద కావడంతో కంటి ఆసుపత్రి కోసం ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లలేక ఈ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ఉన్న చూపును పోగొట్టుకున్నానని రోదిస్తున్నాడు. గత సెప్టెంబర్ నెలలో టెక్కలి జిల్లా ఆసుపత్రికి కంటి వైద్యం కోసం వచ్చానని, కంటికి డాక్టర్ శ్రీరాములు, శ్రీకాంత్ అనే వైద్యులు చికిత్స చేసి ఎడమ కంటి చూపు సరిగ్గా లేదని నిర్ధారించి, వెంటనే కంటి శాస్త్ర చికిత్స చేయించుకోవాలని సూచించారు. దీంతో ఎర్రయ్య వెంటనే ఆసుపత్రిలో చేరి సెప్టెంబర్ 22న ఎడమ కంటికి శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. మూడు రోజులు తర్వాత కట్టు విప్పి డిస్చార్జ్ చేసి ఇంటికి పంపించారని, అక్కడికి కొన్ని రోజులు తర్వాత మరల కంటి సమస్య ప్రారంభమైందని తెలిపాడు. మరల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యులకు చూపించగా 25న మరోసారి శాస్త్ర చికిత్స చేశారు. అయినప్పటికీ ఎర్రయ్య పరిస్థితి చక్కపడకపోవడంతో మళ్లీ ఆసుపత్రికి చేరుకొని వైద్యులు చుట్టూ తిరుగుతుంటే... ఇప్పుడే శాస్త్రి చికిత్స జరిగింది కాబట్టి కొన్ని రోజులు తరువాత కంటిచూపు వస్తుందని చెబుతూ కాలం గడుపుతున్నారని వైద్యులపై ఎర్రయ్య కుటుంబ సభ్యులు ఆరోపించారు. కంటి సమస్య క్రమేపి పెరుగుతుండడంతో కన్ను వాపు రావడం, రక్తం గడ్డ కట్టిందని, కంటి నుండి నీరు కారడం వంటి లక్షణాలు చూసి కుటుంబ సభ్యులు విశాఖపట్నంలోని ఓ కంటి ఆసుపత్రిలో పరీక్షలు చేయించి వైద్యులకు చూపించగా... కంటి నరాలు పూర్తిగా దెబ్బ తినడంతో చూపు వచ్చే అవకాశం లేదని వారు చెప్పడంతో బాధితుడు వారి కుటుంబ సభ్యులు లబోదిబోమంటున్నారు. అందుకే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటే పేదలు భయాందోళన చెందుతున్నారని మండిపడ్డారు. తమ కంటి చూపును మరలా వచ్చేలా న్యాయం చేయాలని ఎర్రయ్య కుటుంబ సభ్యులు వైద్యులకు కోరారు.

ఈ విషయంపై శాస్త్ర చికిత్స చేసిన జూనియర్ వైద్యుడిని సంప్రదించగా.. ఎడమ కన్ను చిన్నగా ఉండటంతో శాస్త్రి చికిత్స సమయములో లెన్స్ అమర్చడం కుదరలేదని, అందుకే అతనకు స్పెటికల్స్ ఇవ్వలేదని, ఈ విషయం రోగికి గాని వారి కుటుంబ సభ్యులకు గానీ ఆ సమయంలో చెప్పలేదని అన్నారు. కుట్లు వేసే సమయంలో రక్త స్రవం జరిగి నష్టం కలిగిందన్నారు. కంటిచూపు విషయంపై జిల్లా కేంద్రంలోని రిమ్స్ మెడికల్ కళాశాల విద్యార్థులతో సంప్రదిస్తామన్నారు. మరల శాస్త్ర చికిత్స చేసి రోగి కంటి చూపును పరిశీలించి ఎంత లెన్స్ తో తమ కంటి చూపు వస్తుందో లేదో అని చికిత్స చేసి త్వరలోనే చూపు వచ్చేలా ప్రయత్నం చేస్తామని, వైద్య పరీక్షలు శాస్త్ర చికిత్స అనంతరం కంటిచూపు రాకపోతే దానిని ఏమీ చేయలేమని స్పష్టం చేశారు. ఈ విషయంపై సూపరెంటెంట్ సూర్యారావుకు వివరణ కోరగా.. త్వరలోనే ఈ సమస్యను సంబంధిత వైద్యులతో మాట్లాడి పరిష్కరిస్తామని లేనిచో వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

విశాలాంధ్ర - మెలియాపుట్టి : మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ అభివృద్ధి పనులకు సంబంధించి కావాల్సిన పనులను ఉపాధి హామీ పథకం ద్వారా తయారుచేసి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి బట్ మంజూరు కి కృషి చేస్తామని ఏపీఓ రవి అన్నారు. మండలంలో గల నడసంద్ర గ్రామంలో సర్పంచ్ ప్రతినిధి ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో ఏవైనా కొత్తగా చేయవలసిన రోడ్లు, డ్రైన్లు తో పాటు ఇంకా స్థానికంగా గ్రామస్తులకు కావలసిన పనులు ఏమైనా ఉన్నాయో తెలుసుకొని వాటి మంజూరు కొరకు ప్రభుత్వానికి వ్రాయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వారితోపాటు ఈసీ ఆదినారాయణ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ చింతల ప్రశాంత్, సర్పంచ్ ప్రతినిధి హరిచంద్ర సాములు, ఫీల్డ్ అసిస్టెంట్ లింగరాజు, మెట్లు, గ్రామస్తులు తదితరులున్నారు.

జాతి కోసం పని చేయడం అదృష్టం

ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర - కవిటి : జాతి కోసం పని చేయడం అదృష్టంగా భావి స్తానని జిల్లా యాదవ సంఘం అధ్య క్షులు, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకర్లకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 12వ తేదీన సోంపేట పట్టణంలో జరిగిన అఖిల భారత యాదవ జాతీయ మహాసభ విజయవంతంగా జరిగేందుకు మద్దతు తెలిపి అండగా నిలిచన ప్రతీ కుల బిడ్డకు భవిష్యత్తులో వెన్ను దన్నుగా ఉంటానని అన్నారు. గడిచిన 22 ఏళ్లుగా అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నానని, మరోసారి తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు లాక వెంగళరావుకు, జాతీయ అధ్యక్షులు మహేష్ యాదవులు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పనిచేసిన ప్రతి ఒక్క కుటుంబ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. యాదవ్ జాతి అభివృద్ధికి వెనుకబాడుతనానికి పారదోలి బీసీ-డీ నుంచి బీసీ-బి రిజర్వేషన్ అమలు జరిగే వరకు చట్టసభల్లో ప్రస్తావించి జాతీయ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

పొదుపే అలవాటు చేసుకోవాలి

విశాలాంధ్ర - కవిటి : విద్యార్థి దశ నుంచే పొదుపు అలవాటు చేసుకుంటే రేపటి అవసరాలకు ఆ పొదుపు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈదుపురం డిసిసి బ్యాంక్ మేనేజర్ సిడి నారాయణరావు అన్నారు. 72వ సహకార వారోత్సవం సందర్భంగా బాలల దినోత్సవం ఈదుపురం బ్రాంచ్ ఆధ్వర్యంలో రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఇందులో 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 9వ తరగతికి చెందిన విద్యార్థులు ప్రథమ బహుమతి పి. రేష్మ, ద్వితీయ బహుమతి ఎల్.చాందిని, తృతీయ బహుమతి శ్రీజలు సాధించారు.

చెరువు స్నానానికి వెళ్లి కానరాని లోకాలకు...

ఇంటర్ విద్యార్థి మృతి - ఋషికుద్ద గ్రామంలో తీవ్ర విషాదం



విశాలాంధ్ర - సోంపేట : సరదాగా స్నేహితులతో కలసి చెరువులో స్నానానికి వెళ్లిన కొడుకు సరదాగా ఇంటికి వస్తాడని తల్లి దండ్రులు భావించారు. కానీ అందుకు భిన్నంగా ఆ కుటుంబం ఆశలు చిదిమేస్తూ ఒక్కగానొక్క కొడుకును చెరువు మింగేసింది. ఈ వార్త ఆ కుటుంబాన్ని ఆత లాకుతలం చేసింది. కొడుకు పోయాడన్న విషయం తెలిసి మృతుడు తల్లిదండ్రులు, చెల్లెలు గుండెలవిసేలా ఏడ్చిన తీరు ప్రతి ఒక్కరిని కంట తడి పెట్టించింది. వివరాల్లోకి వెళితే ఈ మండలం ఋషికుద్ద గ్రామానికి చెందిన బొడ్డు ధర్మారావు, లక్ష్మిల తొలి సంతానం హర్ష (16) ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. శనివారం గ్రామంలో మరో ఇద్దరు స్నేహితులతో కలసి చాకలి చెరువులో సరదాగా ఈతకు వెళ్లారు. ఇంతలోనే చెరువు వద్ద ఘోరం జరిగిపోయింది. హర్ష చెరువులో మునిగి పోయినట్టు మిగతా ఇద్దరు గ్రామస్తులకు విషయం చెప్పడంతో చెరువు వద్దకు చేరుకొని పోలీస్, అగ్నిమాపక అధికార్లకు సమాచారం ఇవ్వడంతో సోంపేట ఫైర్ అధికారి సూర్యారావు సిబ్బందితో హుటాహుటిన చేరుకొని చెరువులో ఎయిర్ జాకెట్లు, రబ్బర్ ట్యూబ్ లతో గాలింపు చేపట్టారు. మరోవైపు నాటు పడవ కూడా ఉపయోగించి వెతకడంతో ఎట్టకేలకు హర్ష మృతదేహం లభించింది. దీంతో గ్రామంలో రోదనలు మిన్నంటాయి. హర్ష చెల్లెలు హారిక అన్నయ్య అంటూ రోధించిన తీరు ఎవరిని ఆపతరం కాలేదు. తల్లిదండ్రులు పరిస్థితి మరీ ఘోరం. ఒకే ఒక్క కొడుకు మృతిని ఎంతమాత్రం తట్టుకోలేక వారు పడిన వేదన అంతా ఇంత కాదు. పోలీసులు మృతదేహాన్ని సోంపేట ఆసుపత్రికి పోస్టుమార్టంకి తరలించి కార్యక్రమాలు పూర్తి చేశారు. గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది.

ఓట్ చోర్ రైలులో గోడపత్రిక ప్రదర్శన

విశాలాంధ్ర - సోంపేట : ఇండియన్ యూత్ కాంగ్రెస్ జాతీయ కమిటీ ఆదేశాల మేరకు శ్రీకాకుళం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ పూడి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఓట్ చోర్-గద్దె చోడ్ అనే నినాదంతో కంచిలి విశాఖ, ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణికులకు కరపత్రాలు పంచుతూ ఓట్ చోరీ గురించి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పూడి కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఓటు చోరీపై బీహార్, హర్యానాలలో ఆధారాలతో చెప్పారు మరియు మొదటి నుంచి బీహార్ ఎన్నికలు అక్రమాలు పుట్టగానే ఉందని, దానికి నిదర్శనం బీహార్‌లో తాజా ఎన్నికల ఫలితాలు అని అన్నారు. బిజెపి పార్టీ, ఎలక్షన్ కమిషన్ చేస్తున్న ఓట్ చోరీ మోసాన్ని ప్రజలు క్షమించరని అన్నారు. మా పోరాటం రాజ్యాంగం ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసమే అన్నారు. ఈనెల 21వ తేదీన విజయవాడలో ఏ.పీ ఎలక్షన్ కమిషన్ ఆఫీస్ ముందు ఓట్ చోరీ పై జరగబోయే నిరసన కార్యక్రమంలో జిల్లా యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని డాక్టర్ పూడి కిరణ్ కుమార్ కోరారు.

విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : విద్యార్థులు పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుప్పిలి ఫణీంద్రకుమార్ అన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యాక్రమంలో భాగంగా ఆయన శనివారం నిమ్మాడ వైద్యులు డాక్టర్ జి. సురేష్‌తో కలిసి స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి హ్యాండ్‌వాష్, మెనిస్ట్రువల్ హైజిన్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పారిశుధ్యంతో, పాటు క్రమశిక్షణ, నడవడిక వంటి పలు విషయాలను సూచించారు. తమ దుస్తులతో పాటు పాఠశాల పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తాచెదారాన్ని ఎక్కడకక్కడ పార వేయకుండా పక్కనే ఉన్న చెత్తబుట్టలో వేస్ట్ ఉండాలని తెలిపారు. అలాగే పాఠశాలకు సమయపాలన పాటించాలని, విద్యలో కూడా పోటీ తత్వం అలవర్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది మానవహారం ఏర్పడి స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలలోఎంఈవో డి. గోవిందరావు, సిబ్బంది పాల్గొన్నారు.

చేతన ఫౌండేషన్ ఉదారత.. దివ్యాంగులకు ఉచితంగా పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర - పలాస : చేతన ఫౌండేషన్ (విజయనగరం) ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలను ఉచితంగా వితరణ చేసారు. రైల్వేస్టేషన్ రోడ్డు లో ఉన్న షిరిడి సాయిబాబా ధ్యానమందిరం ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లాతో పాటు ఒడిసా రాష్ట్రం గంజాం, గజపతి జిల్లాలకు చెందిన దివ్యాంగులకు వీటిని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఫౌండర్ కేశవకృష్ణ మాట్లాడుతూ దివ్యాపంగులు ఎంతో మంది ఉన్నారని, వారందరికీ ఉదారంగా సేవ చేయడానికి తాము ఫౌండేషన్ ఏర్పాటు చేసామన్నారు. ప్రతి ఒక్క దివ్యాంగుడు తన కాళ్లపై తాను నిలబడి సమాజంలో ఎదురొడ్డాలనే ఉద్దేశంతో దీన్ని స్థాపించడం జరిగిందన్నారు. దివ్యాంగులు తమకు పరిచయం అయితే చాలని, వారందరికీ ఉచితంగా కృత్రిమ అవయవాలు అందిస్తామని స్పష్టం చేసారు. తమ సంస్థలో దీనితో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. గాయత్రి ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ కొర్ల కన్నారావు మాట్లాడుతూ ఎవరికీ చెప్పుకోలేక అనేక మంది దివ్యాంగులు ఇంటికే పరిమితం అయి పోతున్నారని, అటువంటి వారిని గుర్తించి కృత్రిమ అవయవాలు అందించానికి తాము తోడ్పాటు ఇస్తామన్నారు. అనంతరం కృత్రిమ అవయవాలు పొందిన వారికి నేరుగా నిర్వాహకులు మాట్లాడి వారి సాధక బాధలు విని వారికి సంస్థ తరుపున ఇంకా ఏమైనా సహాయం కావాలో అడిగి తెలుసుకున్నారు. మల్లారెడ్డి భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గురుదేవ ఛారిటబుల్ ఎస్టు, మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సంస్థలు పాలుపంచుకున్నాయి. కార్యక్రమంలో సీతారామ్, సురేష్, మిశ్రా, రాపర్తి జగదీష్ పాల్గొన్నారు.

కళాశాల ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర - నందిగాం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీవీఈవో ఆర్.సురేష్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల దస్త్రాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం వీలున్నంతవరకు నందిగాంలోనే ఇచ్చేందుకు ప్రయత్నిస్తానన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర - కవిటి : పాఠశాల వద్ద మధ్యాహ్న భోజనం తయారు చేసే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కవిటి ఎంపీడీవో పరిపాలన అధికారి శ్రీనివాస్ రెడ్డి, డెప్యూటీ ఎంపీడీవో వై. వరప్రసాద రావులు అన్నారు. ఈ మేరకు శనివారం కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇద్దివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్నన భోజనంను పరిశీలించారు. ఈ సందర్భంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని సూచించారు. పిల్లలకు పరిశుభ్ర వాతావరణంలో భోజనాలు పెట్టాలని సూచించారు. అలాగే వ్యక్తిగత మరుగుదొడ్లు, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



విశాలాంధ్ర - కవిటి : యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ప్రిన్సిపల్ ఎం.భాస్కరరావు అన్నారు. ఎస్విజె విద్యార్థుల ఎన్ఎస్-ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా నెలవంక, దుర్గాంపుట్టుగలో విద్యార్థులు ఉదయం స్వచ్ఛభారత్ కార్యక్రమం అనంతరం యోగా కార్యక్రమంపై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. తరువాత పాఠశాలకు వెళ్లి డిజిటల్ తరగతులపై విద్యార్థులకు తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో ఆర్.మహేష్, వలంటీర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : సంతబొమ్మాలి శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా, శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు సిమన్న మాస్టారు, సాదు నరసింహమూర్తి మాస్టర్ మాట్లా డుతూ గ్రంథాలయాలను వినియోగించుకుని విద్యా ర్థులకు ఉపయోగపడిన సబ్జెక్టులను నేర్చుకో వాల న్నారు. పుస్తక ప్రదర్శనలో వివిధ గ్రంథములు, ఇతిహాసములు, చిల్డ్రన్స్ బుక్స్ అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమము గ్రంథాల అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది.

ధర్మవరంలో ఉచిత పశు వైద్యశిబిరం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : శ్రీ కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాల (ఎస్ఎస్ఆర్ పురం) ఆధ్వర్యంలో మండలం ధర్మవరం గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా శనివారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. కొయ్యాం, పొన్నాడ పశు వైద్యశాలల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ డాక్టర్ వై.సాయిప్రసాద్, డాక్టర్ దివ్య హాజరై పశువులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, స్థానిక యువజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

డా. కృష్ణ చైతన్యపై అక్రమ కేసులు పెట్టడం అన్యాయం

విశాలాంధ్ర - నరసన్నపేట : పోలాకి, జడ్పిటిసి, డా.ధర్మాన కృష్ణ చైతన్య పై కూటమి ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టడం అన్యాయమని వైసిపి నాయకులు అన్నారు. శనివారం స్థానిక వైసీపీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో బహిరంగ విమర్శించి, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నందుకు అక్రమంగా కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అలాగే కృష్ణ చైతన్య గొంతు నొక్కాలని ప్రయత్నాన్ని టిడిపి ప్రభుత్వం చేస్తుందని, దీనిలో భాగంగా పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమంగా కేసులు బనాయించడం పిరికిబంద చర్యని విమర్శించారు. కృష్ణ చైతన్య సారధ్యంలో ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని, ఆయనకు తోడుగా నియోజకవర్గ ప్రజలు, వైసిపి శ్రేణులు అండగా ఉంటామని అన్నారు. పట్టణంలో గంజాయి బ్యాచ్ ఆగడాలు ఎక్కువ అవుతున్నాయని, అలాగే దేవాలయాల్లో దొంగతనాలు జరుగుతున్న, పోలీసులు వాటిని పట్టించుకోకుండా ప్రజల్లో తిరిగే నాయకుడిపై కేసులు పెట్టి, వైసిపి కార్యకర్తలకు, నాయకులకు భయభ్రాంతులకు గురి చేస్తామనుకోవడం, కూటమి ప్రభుత్వం భ్రమ అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్, బురల్లి శంకర్రావు, వైసిపి నాయకులు, చింతు రామారావు, రాజాపు అప్పన్న, ముద్దాడ బైరాగినాయుడు, వైశ్యరాజు కేశవరాజు, నేతింటి రాజేశ్వరరావు, దండి జయప్రకాష్, బుద్దల రాజశేఖర్, కనపల అరవింద్, కోటిపల్లి శ్రీనివాస రావు, తోట భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మహా మృత్యుంజయ యాగం

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : దేవాదాయశాఖ పరిధి లో గల స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో గడిచిన మూడు రోజులుగా వేదపండితులు, యాగాద్వర్యులు సుసరాపు గణపతి శర్మ, యాగబ్రహ్మ అంపోలు రుద్ర కోటేశ్వర శర్మ ఆద్వర్యంలో ఘనంగా జరిగిన మహా మృత్యుంజయ యాగం శనివారంతో ముగిసింది. ఈ ఆద్యాత్మిక కార్యక్రమంలో కోటబొమ్మాళితో పాటు పరిసర ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో భక్తులు ఈ మూడు రోజులు పాల్గొని యాగాలతో పాటు కుంకుమ పూజలు, ప్రత్యేక పూజల 30 మంది రుత్విక్ లతో నిర్వహించారు. ఈ సందర్భంగా యాగ ఆద్వర్యంలు గణపతి శర్మ మాట్లాడుతూ దేశం సుభిక్షంగా ఉండడానికి, హితి బాధ, రుణ బాధ, శత్రు బాధల నుంచి ముక్తి పొందడానికి, అలాగే సమర్థవంతమైన పాలకులకు హనుమంతుని ఆశీస్సులు మెండుగా అందజేసి వారి పురోభివృద్ధినీ కోరుకుంటూ సంకల్పం చేసుకునే ఈ యాగాన్ని నిర్వహించడం జరిగిందని, భక్తులకు మనోవిష్టి సిద్ధించాలని, కోరిన కోరికలు తీరాలని సంకల్పించి మహాదాశయంతో, రుత్విక్ ల సహాయ సహకారాలతో, అయ్యప్ప ఆలయ ప్రధాన గురు స్వామి తమ్ముడు కృష్ణ స్వామి ప్రోత్సాహం తో ఈ మూడు రోజులు ఘనంగా జరిపించడం జరిగిందన్నారు. పరోక్షంగా యాగానికి సహాయ సహకారాలు అందించిన గ్రామ పెద్దలు బోయిన సోదరులుకు, తల్లి సోదరులుకు, కమిటీ చైర్మన్ కోరాడ గోవిందరావుకు, ఆలయ కార్య నిర్వహణ అధికారి వాకచర్ల రాధాకృష్ణలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇటువంటి మరెన్నో విజ్ఞాగాలు నిర్వహించేందుకు సంపూర్ణ సహాయం అందజేయాలని ఆయన ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు.

మరమ్మతులకు సంబంధించి ఎస్టిమేట్ తయారు చేయండి

ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా

విశాలాంధ్ర - మెలియాపుట్టి : మెలియాపుట్టి మండల కేంద్రంలోనున్న స్థానిక గ్రంథాలయంలో మరమ్మతులకు గురై ఉన్న వాటిని గుర్తించి వాటికి ఎస్టిమేట్లు తయారు చేయాలని స్థానిక ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ని ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా ఆదేశించారు. స్థానిక మెలియాపుట్టి మండల కేంద్రంలోనున్న గల శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శనివారం నాడు గ్రంథాలయ అధికారిని అనురాధ నేతృత్వంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి సందర్శించిన ఎంపీడీవో గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలతో పాటు గ్రంథాలయంలో స్లాబ్ నుండి నీరు లీకేజవుతున్న వాటిని పరిశీలించారు పరిశీలిస్తునే మరమ్మతులకు గురైన ప్రతిదాన్ని ఎస్టిమేట్లు వేయాలని స్థానికంగా ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఆదేశించారు. అంతకు ముందు గ్రంథాలయ ఆవరణలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహ పండతో పాటు ఎంఈఓ పద్మనాభం, ఈసిటి ఆది నారాయణరెడ్డి, బిటి నాయుడు, హై స్కూల్, యుపి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మహాలక్ష్మి, గోవిందరావు, నలంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జెజెఎస్.ప్రతాప్, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, స్వాతి, హైమ, రిడర్స్ ప్రియాంక, సాత్విక, గణేష్, సహాయకురాలు హేమలత, నలంద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చెరువుల పరిరక్షణకు పోరాడుతా : జర్నలిస్ట్ పేడాడ హేమసుందర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : ఉత్తరాంధ్ర అంటేనే పచ్చదనానికి నిలయం అని, భావితరాలకు మంచి ఆరోగ్యం, వాతావరం అందించాలంటే చెట్లతో పాటు, నీటి కోసం ముఖ్యమైన చెరువులు కాపోడుకోవాలని, చెరువుల పరిరక్షణ కు పోరాడుతానని జర్నలిస్ట్ పేడాడ హేమసుందర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పచ్చదనానికి శిరోమణులు చెరువులే అని రాష్ట్రంలో ఎక్కడా కనిపించని విధంగా ఎన్నో చెరువులు ఉత్తరాంధ్రలో మాత్రమే కనిపిస్తాయనీ, కానీ మారుతున్న కాలం, వాతావరణ మార్పుల ప్రభావంతో, ఒకప్పుడు స్నానం చేసిన చెరువులకే ఇప్పుడు "ఇక్కడ ఒకప్పుడు చెరువు ఉండేదని చెప్పుకొనే పరిస్థితి వచ్చేసిందనీ వాపోయారు. నీటి వనరులను కాపాడకపోతే ఎంత పెద్ద ఇళ్లు, ఎంత ఆస్తి ఉన్నా కూడా నీటి కొరత వచ్చిన రోజు ఊర్లే ఖాళీ చేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే నా ప్రాంత ప్రజల బాగోగుల కోసం ఫాజిల్‌బాగ్‌పేట రెవెన్యూలోని సర్వే నంబర్ 60లో 3. 29 ఎకరాలా విస్తీర్ణంలో ఉన్న చెరువు అక్రమంగా స్వాధీనపరుచుకోవడం స్థానికుల్లో ఆందోళనకు దారితీసిందనీ, ఈ విషయాన్ని గుర్తించి స్వయంగా పోరాటం ప్రారంభించి, తన సొంత నిధులతో హైకోర్టును ఆశ్రయించానన్నారు. విషయం విచారించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి 60 రోజుల్లో చెరువును పూర్తిగా ఖాళీ చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ప్రతి గ్రామ ప్రజలు తమ గ్రామంలోని చెరువులు, కాలువలు, నదులు, నీటి వనరులను కాపాడితేనే భవిష్యత్తు తరాలకు శాశ్వతంగా నీటిని అందించగలమని ఆయన పిలుపునిచ్చారు.

అంతర్జాతీయ సదస్సులో... ఆంగ్ల అధ్యాపకుడు

జి. సిగడాం మోడల్ స్కూల్ ఆంగ్ల అధ్యాపకునికి అరుదైన గౌరవం



విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం జిల్లాలో గల జి.సిగడం మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ఆంగ్ల అధ్యాపకుడు డి.హెచ్. సుబ్రహ్మణ్యం అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. నవంబర్ 12 నుండి 15 వరకు బెంగళూరులో గల ప్రఖ్యాత క్రీస్ట్ యూనివర్సిటీ లో జరిగిన 19వ అంతర్జాతీయ ఆంగ్ల బాషా సదస్సులో పాల్గొని ప్రసంగించారు. యూనివర్సిటీ నుండి అందిన వర్తమానం మేరకు సదస్సులో పాల్గొని, ప్రసంగించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. లి"ది ఎవల్యూషన్ ఆఫ్ ఇంగ్లీష్ టీచర్స్ ఎట్ ది క్రాస్ రోడ్స్ ఆఫ్ చేంజ్"లి అనే అంశం పై సదస్సు లో ప్రసంగించి నిర్వాహకులు, పలువురు వక్తలను ఆకట్టుకున్నారు. జిల్లాకు చెందిన మోడల్ స్కూల్ ఆంగ్ల అధ్యాపకుడు సుబ్రహ్మణ్యంను జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవిబాబు, జిల్లా ఆదర్శ పాఠశాల అదనపు సంచాలకులు శ్రీనివాసరావు, మరియు జి.సిగడాం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డబ్బీరు గణేష్ పట్నాయక్, పాఠశాల సహచర సిబ్బంది అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని సదస్సులు, పరిశోధనలను చేయాలని వారంతా ఆకాంక్షించారు. సుబ్రహ్మణ్యం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న విషయం తెలిసిందే.

గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - నందిగాం : జ్ఞానాన్ని పెంపొందించుకోవాలంటే గ్రంథాలయాలను వినియోగించు కోవాలని ఎంఈవో 2 చిన్నారావు అన్నారు. గ్రంథాలయాల వారోత్సవాలలో భాగంగా నందిగాం శాఖా గ్రంథాలయంలో శనివారం జరిగిన పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు సత్తారు ఉదయకిరణ్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ మల విసర్జన వ్యతిరేకిస్తూ ర్యాలీ

విశాలాంధ్ర-మందస: మండలం పిడిమందస గ్రామంలో శనివారం బహిరంగ మలమూత్ర విసర్జన నిరసిస్తూ వీధుల్లో మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గున్న గంగాధరరావు, గ్రామ సర్పంచ్ ఉమామహేశ్వరరావు నేతృత్వాన ర్యాలీ నిర్వహించారు.గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా మార్చడానికి ప్రజలందరూ కృషి చేయాలని అన్నారు.రోడ్లపై మలవిసర్జన మణి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఉన్న మరుగుదొడ్లు వినియోగించుకోవాలని కోరుతూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ కిషోర్ ధర్మారావు , నీలా రావు,చంద్రశేఖర్ రావు, జయరాం ధనంజయ , చైర్మన్ కమిటీ స్వాతి,మోహిని,మహిమా రావు ,మాజీ చైర్మన్ ధర్మారావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా కేంద్రాలు బాసటగా నిలుస్తాయి

విశాలాంధ్ర-మందస: పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు శిక్షణా కేంద్రాలు బాసటగా నిలుస్తాయని మందస ఎస్సై కృష్ణ ప్రసాద్ అన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని శనివారం శిక్షణ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఓపెన్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 30 జట్లు పాల్గొన్నాయని కోచింగ్ సెంటర్ డైరెక్టర్లు కొర్రాయి రమేష్, దుంపల వినయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ ప్రసాద్ ప్రశ్నాపత్రంను ఆవిష్కరించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు కోచింగ్ సెంటర్లు ఒక బాసటగా నిలుస్తాయని తద్వారా విజయం సాధించడానికి వారికి మార్గం సుగమం అవుతుందని అన్నారు. ఉపాధ్యాయులు దాసరి ఈశ్వరరావు మాట్లాడుతూ శిక్షణ కోచింగ్ సెంటర్ విద్యార్థులకు విజయనగరం, శ్రీకాకుళం నుండి స్టేట్ ఫేమ్ ఫాకల్టీ తో నాణ్యమైన బోధన అందిస్తున్నారని, అతి తక్కువ కాలంలోనే వివిధ రంగాలలో ఉద్యోగార్థులుగా తీర్చిదిద్దిన సంస్థ శిక్షణ అని కొనియాడారు. మొదటగా స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి అందులో మొదటి పది బృందాలకు మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఉత్కంఠంగా రాత్రి 9 గంటల వరకు జరిగిన ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన గోకర్ణ పురం సంతోష్ జట్టు ప్రథమ స్థానం సాధించి 11, 000 రూపాయలు నగదు బహుమతిని ఉపాధ్యాయులు దాసరి ఈశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు. ద్వితీయ స్థానాన్ని నెల్లిమర్ల జట్టు కైవసం చేసుకోగా వీరికి అరోమా కేఫ్ మణి, సంతు 7000 రూపాయల నగదు బహుమతి అందజేశారు. తృతీయ స్థానాన్ని విజయనగరం జట్టు కైవసం చేసుకోగా శిక్షణ సంస్థ విద్యార్థి పిన్నింటి సోమేశ్వరరావు 5000 రూపాయలను బహుమతి అందజేశారు. శిక్షణ సంస్థ వారు ఆధ్వర్యంలో ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ నిర్వహించిన రక్తదాన శిబిరంలో దాసరి ఈశ్వరరావు, కొర్రాయి రమేష్, కొర్రాయి సాయి, కొర్రాయి పోలారావు, అనూష, సాయి, డిల్లీ, రేవతి పతి లతో పాటు 15 యూనిట్ల రక్తం దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బత్తుల మురళి, ధర్మారావు, శిక్షణ సంస్థ విద్యార్థులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన అభ్యర్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పరిశుభ్రతలో శ్రీకాకుళంను అగ్రస్థానంలో ఉంచాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్

విశాలాంధ్ర - నరసన్నపేట: పరిశుభ్రతలో రాష్ట్రంలోనే శ్రీకాకుళం జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్, స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని జమ్ము గ్రామంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో పాటు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, బగ్గు అర్చన జమ్మూ వీధిలో పరిసరాలను చీపురుతో శుభ్రం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, దినకర్ మాట్లాడుతూ ప్రతినెల 3వ తేదీన జిల్లాలోని అన్ని గ్రామాల్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ పారిశుద్ధ్య సిబ్బంది ప్రతి ఇంటి నుంచి చెత్తను ప్రతిరోజు సేకరించాలని, దీనిలో పొడి చెత్తను, తడి చెత్తను వేరు చేయాలన్నారు. చెత్త కుప్పలు లేని సమాజాన్ని ఏర్పాటు చేయడమే మన లక్ష్యమన్నారు. జిల్లాలో ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా శత శాతం తీర్చిదిద్దడమే మనందరి బాధ్యత కావాలన్నారు. ముఖ్యంగా మండలాల్లో ఎంపీడీవోలు, యువోపిఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు పరిశుభ్రత కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని, పల్లెలను అపారిశుద్ధ్యంకు దూరంగా ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరిచే గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, టి. సత్యనారాయణ, ఎంపీడీవో, వెంకటేష్ ప్రసాద్, కూరాకుల, పోందర కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్. దామోదర నరసింహులు, ఏఎంసీ చైర్మన్, పాగోటి ఉమామహేశ్వరి, మేజర్ పంచాయతీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, టిడిపి నాయకులు, గొద్దు చిట్టిబాబు, శిమ్మ చంద్రశేఖర్, బోయిన సతీష్, కత్తెర వెంకటరమణ, జమ్మూ మాజీ సర్పంచ్, వాన వెంకట గోవిందరాజులు, ఎంఈవోలు, యు. శాంతారావు, పి. దాలినాయుడు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ ప్రతిష్ట

విశాలాంధ్ర-మందస: మండల కేంద్రం మందస మేజర్‌పంచాయతీ పరిధిలో ఉన్న కంచుమాయి కాలనీలో నూతనంగా నిర్మించిన విగ్నేశ్వరుని ఆలయంతో పాటు విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక హోమం కార్యక్రమం చేపట్టారు. ఈ మహోత్సవంలో భాగంగా నారాయణ సేవ కార్యక్రమం జరిగింది. ఆలయం ధర్మకర్త దున్న రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆలయం అభివృద్ధి కమిటీ సభ్యులు తోపాటు పంచాయతీ ప్రముఖులు పెద్దలు, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు..విజ్ఞాన దీపికలు

విశాలాంధ్ర-పలాస: గ్రంథాలయాలు విజ్ఞాన దీపికలని పాఠకులకు జ్ఞానాన్ని అందిస్తుందని ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి అన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జాతీయ గ్రంథాలయ 58వ వార్షిక వారోత్సవాలను ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, కళాశాల గ్రంథాలయంలో లభ్యమయ్యే పుస్తకాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ డాక్టర్ ఎస్. ఆర్. రంగనాథన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థినీ-విద్యార్థులు గ్రంథాలయంలో ఉన్న వివిధ పుస్తకాలను పఠించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బి. నరసింహులు, డాక్టర్ వై. వెంకటలక్ష్మి , ఐక్యూఏసి కోఆర్డినేటర్ పి. వెంకట రమణ గారు, సైన్స్ విభాగాధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ పట్నాయక్ గారు, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మాతృత్వం వరం-దత్తత మరో మార్గం

బాలల రక్షణ విభాగం లీగల్ మరియు ప్రొహిబిషన్ అధికారి టి.లక్ష్మణరావు

విశాలాంధ్ర-మందస: సమాజంలో కుటుంబ వ్యవస్థ పటిష్టమైనదని, భూమి మీద మానవ మనుగడకు సృష్టిలో మహిళలకు మాతృత్వం వరం - దత్తత మరో మార్గమని జిల్లా బాలల రక్షణ విభాగం లీగల్ మరియు ప్రొహిబిషన్ అధికారి టి.లక్ష్మణరావు అన్నారు. శనివారం మందస ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జాతీయ దత్తత అవగాహన మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వివిధ కారణాల వల్ల పుట్టిన పిల్లలను అనవసరంగా చంపే హక్కు ఎవరికీ లేదని, సమీప ఆరోగ్య కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ఉయలలో వేయాలని తెలిపారు. మిషన్ వాత్సల్య బాలల రక్షణ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ అరుణ మాట్లాడుతూ అవాంఛిత గర్భం దాల్చిన పిల్లలను కన్నవారు బాలల రక్షిత గృహాలకు ఎవరి ద్వారా అయిన అప్పగించవచ్చని వారి పేర్లను గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సిహెచ్ రామలక్ష్మి, జె.లక్ష్మి, పి. జయలక్ష్మి, బాలల రక్షణ సిబ్బంది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రగతికి నెహ్రూ ఆలోచన విధానం అవసరం

విశాలాంధ్ర-పలాస: జాతీయ నేతల మాటలు నేటి తరానికే కాదు భావితరాలకు ముత్యాల మూటలని పలువురు వక్తలు విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా తొలి ప్రధాని నెహ్రూ ఈ దేశానికి బలమైన పునాదులు వేశారని ఉపాధ్యాయులు కైలాసరావు తన ఉపన్యాసంలో పేర్కొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా గత రెండు రోజులుగా టెక్కలిపట్నం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు నిర్వహించిన ఆటలు, వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ కాలంలో చేసిన వీరోచిత పోరాటాలు, ఆ సందర్భంగా ఈ దేశ మనుగడ, ప్రగతిపై ఇచ్చిన సందేశాలు భావి భారతానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. క్విజ్ పోటీలలో విన్నర్‌గా కె.కీర్తన, రన్నర్ ఎం.అరవింద్‌లు నిలిచారు, అలాగే వాలీబాల్‌లో రేవంత్ టీం, ఖోఖోలో కె.మేరీ, బి.స్వాతి టీంలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్.రవికుమార్‌తో పాటు ఉపాధ్యాయు, ఉపాధ్యాయేతర సిబ్బంది, సర్పంచ్ ప్రతినిధి కృష్ణారావు పాల్గొన్నారు.

బీహార్ లో అతి గొప్ప విజయం సాధించాం

విశాలాంధ-టెక్కలి: బీహార్ ఎన్నికలలో అతి గొప్ప విజయం సాధించామని బిజెపి నాయకులు సందడి చేశారు. మండలంలోని స్థానిక అంబేద్కర్ కూడలి సమీపంలో బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ భూ మండలంపై భారతదేశాన్ని ఒక వికసిత భారతదేశంగా ఒక విశ్వ గురువుగా నిలపాలని, ఆకాంక్షతో అహర్నాశలు శ్రమిస్తూ నరేంద్ర మోడీ నాయకత్వం పై బెహారా ప్రజలకు ఉన్నటువంటి నమ్మకానికి నిదర్శనం ఈ ఎన్నికలు ఫలితాలే అని అన్నారు. ఈ విజయోత్సవ వేడుకలలో బాణా సంచాలతో, ఒకరికి ఒకరు మిఠాయిలు వినిపించుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నడుపురి లక్ష్మీనారాయణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి, పెద్ద లక్ష్మీపురం సర్పంచ్ అభ్యర్థి అన్నెపు ఉమామహేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీను, రామ్మోహన్ రావు, జగన్నాథం, శ్రీను, చిరంజీవి, కిషోర్, నాగేంద్ర, శ్రీను, వంశి, లక్కీ తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

వర్సిటీలో క్యాంటీన్ పునః ప్రారంభం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలోని క్యాంటీన్ను పూర్తిస్థాయి వసతులతో వర్సిటీ వర్గాలకు తిరిగి అందుబాట లోకి తెచ్చారు. డైనింగ్, కిచెన్ మరింత ఆధునీకరించి, పరిసర ప్రాంతాలను ఆహ్లాదకరంగా తయారుచేయగా, వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని శనివారం ప్రారంభించారు. శుచిగా, రుచిగా ఆహార పదార్థాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. అడ్డయ్య, పూర్వపు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సుజాత, ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. అనూరాధ, డాక్టర్ సీహెచ్. రాజశేఖరరావు. డాక్టర్ కె.స్వప్నవాహిని తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం మూలపేట పంచాయతీలో స్థానిక పంచాయతీ కార్యదర్శి అనిల్ ప్రభాస్ ఆధ్వర్యంలో శనివారం ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. సి సి డ్రైనేజీల్లో ఉన్న పూడికను పంచాయతీ కార్మికులతో తొలగించే చర్యలు చేపట్టారు. వీధుల్లో ఉన్న చెత్తను ఎత్తివేంచి డంపింగ్ యార్డ్ కు తరలించే చర్యలు చేపట్టారు. బ్లీచింగ్ పౌడర్ ను వేయించారు. స్థానిక పంచాయతీ సర్పంచ్ జీరు బాబురావు వార్డు సభ్యులు ఉన్నారు.

మునగ రైతులకు విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర -వజ్రపుకొత్తూరు: మునగ రైతులకు పంట సాగుపై శనివారం వెలుగు కార్యాలయంలో ఏటీఎం గొడవ ప్రసాదరావు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగ సాగు పెంపకంపై మెలుకువలు ఎరువులు వాడకం సస్యరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం రైతులకు మునగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు సుజాత సీసీలు రేణుక నీలవేణి హరిప్రియ సౌజన్య పాల్గొన్నారు.

రెండో రోజు గ్రంధాలయం పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-కొత్తూరు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం స్థానిక శాఖ గ్రంథాలయం లో పుస్తక ప్రదర్శన నిర్వహించారు .ఈకార్యక్రమంనకు యమ్.పి.టి.సి ప్రతినిధి టి..తిరుపతిరావు,ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,యం.పి.పి విద్యార్థులు పాల్గొన్నారు

వర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్గా డాక్టర్ స్వప్నవాహిని బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్గా డాక్టర్ కె.స్వప్నవాహిని శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్ నుంచి ఈమె బాధ్యతలు తీసుకున్నారు. ఈ కళాశాలకు మూడేళ్ల పాటు ఈమె ప్రిన్సిపాల్గా వ్యవహరిస్తారు. వర్సిటీ అధికారులు ఈమెను అభినందించారు. ప్రిన్సిపాల్తో పాటు ఈమె అకడవి క్ అఫైర్స్ డీన్‌గా, రాజభవన్ వర్సిటీ కోఆర్డినేటర్గా కూడా వ్యహరిస్తున్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు

విశాలాంధ్ర-టెక్కలి: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని స్థానిక సంభాన వీధి శాఖ గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు డి తులసీరావు, డి చిన్నారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాల ఆధునిక దేవాలయాలు అని ప్రతి విద్యార్థి గ్రంథాలయానికి వచ్చి తమకు నచ్చిన పుస్తకాన్ని చదువుకొని విజ్ఞవంతులు కావాలని తెలిపారు. తెలుగు భాషలు గల కథలు పుస్తకాలు, పురాణాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు చదివి సద్వినియోగం సద్వినియోగం చేసుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని బీ.రుపావతి, ఉపాధ్యాయులు రెడ్డి, పాఠకులు, విద్యార్థులు, గ్రంథాలయ సహాయకురాలు వి అమ్మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-మందస:సమాజంలోనిమహిళలకు, మహిళ ఉద్యోగులకు రక్షణ కోసం అనేక రకాల చట్టాలు ఉన్నాయని హక్కుల కోసం మహిళలు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని సోంపేట 6 వ అదనపు జిల్లా జడ్జి కిషోర్ బాబు కోరారు. శనివారం మందస మండల పరిషత్ సమావేశపు భవనంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపులకు గురైతే ఇటువంటి వారికి న్యాయస్థానం చట్టం ప్రకారం న్యాయం చేయడానికి కృషి చేస్తుందని అన్నారు లైంగిక వేధింపులకు గురైన మహిళ ఉద్యోగులు వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదు చేయాలని కోరారు మహిళా ఉద్యోగులు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఉద్యోగులు క్రమశిక్షణతో మెలిగి విధుల నిర్వహణలో ఎటువంటి అలసత్వానికి తావివ్వ కుండా మెలగాలని కోరారు సీనియర్ న్యాయవాది ఎర్రగుంట్ల కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సోంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి శైలేంద్ర మందస తాసిల్దార్ మిస్కా శ్రీకాంత్ ఐమందస ఎంపిడిఓ వై వెంకటరమణ ఐ సి డి ఎస్ పి ఓ పి అరుణ ఐసిడిఎస్ సూపర్వైజర్లు జయలక్ష్మి రామలక్ష్మి లక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10 కిలోల గంజాయి పట్టుకున్న ఎస్సై, దుర్గాప్రసాద్

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని మడపం టోల్ ప్లాజా వద్ద 10 కిలోల గంజాయిని శుక్రవారం రాత్రి ఎస్సై, సిహెచ్. దుర్గాప్రసాద్ పట్టుకున్నారని నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎం. శ్రీనివాసరావు తెలిపారు. శనివారం స్థానిక సిఐ కార్యాలయంలో సీఐ, శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడుతూ ఒడిస్సా రాష్ట్రానికి చెందిన నిమ్మపాడ పిఎస్ పరిధిలో ఉన్న జోరాకుల గ్రామానికి చెందిన త్రిలోచనా ముదిలి అనే వ్యక్తి బెంగళూరులోని కోరమంగల్ ప్రాంతంలో బోహెూ పబ్ లో పనిచేస్తున్న దీపక్ బిరాయి బిసు కు సుమారు రూ.40 వేలు విలువ చేసిన 10 కిలోల గంజాయి ప్యాకెట్లు తీసుకు వెళుండగా, శుక్రవారం రాత్రి ఎస్సై, దుర్గాప్రసాద్ మడపం టోల్ ప్లాజా వద్ద తనిఖీలు చేస్తుండగా, గంజాయితో త్రిలోచనా ముదిలి అనే వ్యక్తితోపాటు గంజాయిని అమ్మిన బిశ్వజిత్ లెంక అనే వ్యక్తిని కూడా పట్టుకు న్నారు, ఈ ముగ్గురిని అదుపులోకి తీసుకుని, వీరిపై కేసు నమోదు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, సిహెచ్. దుర్గాప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలో విలీనం ఆపాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు అమ్మన్నాయుడు

విశాలాంధ్ర - పోలాకి : అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం ఆపాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్. అమ్మన్నాయుడు, జిల్లా కోశాధికారి అల్లు సత్యన్నారాయణ, ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శనివారం పోలాకి గ్రామ సచివాలయము లో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ పిల్లలు తగ్గిపోతున్నారని, ఈ కారణం చూపి అంగన్వాడీ సెంటర్లను విలీనం చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. అంగన్వాడీ సెంటర్లలలో ప్రీస్కూల్ బలోపేతం చెయ్యాలంటే 3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలను రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు అయ్యేవిధంగా చూడాలని అంగన్వాడీ సెంటర్లోనే ఉండే విధంగా జీఓ ఇవ్వాలని, ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలని, మెనూ క్వాంటిటీని పెంచాలని, ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫామ్, టై, బెల్ట్, బూట్లు ఇవ్వాలని కోరారు. అంగన్వాడీ పిల్లలకు ఇచ్చే మెనూ, బియ్యం 75 గ్రాములు, పప్పు 15 గ్రాములు, ఆయిల్ 5 గ్రాములు మాత్రమే ఇస్తున్నారని, క్వాంటిటీని పెంచాలని డిమాండ్ చేశారు. ప్రీస్కూల్ పిల్లలకు గుడ్లు, పాలు, భోజనం, ఉదయం 12.30 గంటలకే పూర్తి అవుతుంది. పిల్లలందరూ సాయంత్రం 4 గంటల వరకు కేంద్రాలులోనే ఉంటున్న సందర్భంగా స్నాక్స్ అందించాలని కోరారు. ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని. అంగన్వాడీలకు అదనపు పనులు అప్పగించరాదని, ఆన్లైన్ వర్క్ తగ్గించాలని డిమాండ్ చేశారు. మండలం కేంద్రమైన పోలాకిలో పాతబడిన కేంద్రాలలో అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని కొన్నింటికి సొంత భవనాలు లేవని అన్నారు. పాతబడిపోయిన అంగన్వాడీ కేంద్రాలకు నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి నరసన్నపేట ప్రాజెక్టు అధ్యక్షులు డి సరోజిని, టి.దుర్గ, యం.భాగ్యలక్ష్మి, ఐ.పద్మావతి, వై.హేమలత పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

- ఐసిడిఎస్ పిఓ ఎస్. విద్య

విశాలాంధ్ర-టెక్కలి: బాలల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ పిఓ ఎస్.విద్య అన్నారు. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం బాలల హక్కులు చట్టాలు దత్తత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బాలల రక్షణ విభాగం కౌన్సిలర్ ధర్మాన సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లాస్థాయిలో బాలల హక్కులపై అవగాహన కల్పిస్తామన్నారు. ప్రత్యేకించి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. బాలల హక్కులను చట్టాలు పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, ఈ బాలల హక్కులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలలను దత్తత తీసుకోవాలని దీనిపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత అన్నారు. బాలలు ఆపదలో ఉన్న సమయాలలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098,112, 181, 100 టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు. అనంతరం డొమెస్టిక్ కోఆర్డినేటర్ శివాజీ మాట్లాడుతూ ప్రతినెల 5వ తారీఖు ఈసీసీఈ డే తప్పకుండా నిర్వహించాలని మరియు శిశువు అభివృద్ధి మెసేజ్ ను తల్లిదండ్రులు గ్రూపుల్లో విధిగా పోస్ట్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ప్రాజెక్ట్ సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్వాడి కార్యకర్తలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సబ్ ఇన్స్పెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-కొత్తూరు:సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కే. వెంకటేష్ ని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు బొకే ఇచ్చి శాలువాతో సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల కమిటీఐ అధ్యక్షులు ఆగతముడి మాధవరావు కొత్తూరు ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు మాతల గాంధీ , మాజీ కొత్తూరు మండల వ్యవసాయ సహకార సంఘం సమితి అధ్యక్షులు ఆగతముడి అరుణకుమార్ , టి.తిరుపతిరావు. కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణ్ రావు. మండల తెలుగుదేశం ఆర్గనైజింగ్ కార్యదర్శి చోడవరపు రాము, ముగితి కృష్ణారావు, బూరాడ నీలం నాయుడు, సీపాన కాంతారావు, జామి గోవింద,ఆసూరి ఆనందరావు, కర్లెమ్మ సర్పంచ్ లోతుగడ్డ భగవాన్ దాస్ నాయుడు,చోడవరపు లోకేష్ చింతాడ కోటేశ్వరరావు బోర రవికుమార్, కన్నేనరామారావు , లంకవలస రామారావు, టి.శంకర్ రావు , కాదూరి వాసు, గోవిందరావు, బర్రి గోవిందరావు, బి. హరిక్రిష్ణ, నిమ్మక ధనుంజయ మరియు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటిద్దాం... స్వర్ణాంధ్ర సాధిద్దాం

విశాలాంధ్ర-కవిటి: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరం మన యొక్క బాధ్యతగా పరిశుభ్రత పాటించి స్వర్ణాంధ్రను సాధిద్దాం అనే నినాదంతో ముందుకు సాగాలని ఎంఈఓ ధనుంజయ మజ్జి, ఏవో కే శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం కవిటి మండలం కొత్తపాలెం కేజీబీవీ ఆవరణంలో స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించిన అనంతరం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి భూమిని కాపాడండి, నీటిని ఆదాచేద్దాం జీవుల్ని రక్షిద్దాం, పరిశుభ్రత పాటించి ప్రకృతిని కాపాడుతాం,మొక్కల్ని నాటుతూ భవిష్యత్తును రక్షిద్దాం అనే నినాదాలతో పురవీధుల గుండా విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సాధనలో ప్రతి ఒక్క విద్యార్థి ముందుకు సాగాలని అందులో మన వంతు కృషిగా ప్రతి ఒక్కరం నెలలో మూడవ శనివారం బాధ్యతగా మన పాఠశాల పరిసరాలు అలాగే మన గ్రామ పరిసరాలు ఇంటి పరిసరాలను శుభ్రం చేసి తద్వారా స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర సాధిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ పోల్లాయి లక్ష్మి,మండల పరిషత్ కార్యాలయం టైపిస్ట్ రోషిని పట్నాయక్, ఎంఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

విశాలాంధ్ర - కవిటి : ఆరోగ్య పరిరక్షణతోనే స్వర్ణాంధ్ర సాధ్యమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.సింహాచలం నాయుడు అన్నారు. ఈ మేరకు శనివారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత ఆంధ్రా ప్రదేశ్ నిర్మాణం కోసం ప్రజలకు

అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సమాజ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓజె పాపారావు, అధ్యాపకులు జి.విష్ణుమూర్తి, కే.ఉగాది నాయుడు, డి.అనసూయ, బి.శ్రీనుబాబు, డి.రమేష్, ఎల్.ఆనంద్, జనార్ధన్‌రావు, బి.అంజన, విద్యార్థులు పాల్గొన్నారు.

పనులలో నాణ్యతలకు తిరోధకాలు...!

- మురికి కాలవ నీరు తోనే కాంక్రీట్ పనులు

- ఫ్లై యాష్ తో సిమెంట్ నిర్మాణాలు

- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - ఆముదాలవలస : ప్రభుత్వం పట్టణాలను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశం తో నిధులు మంజూరు చేసి పనులు జరిపిస్తుంటే ఇక్కడ బాధ్యతారాహిత్యంగా పనులు నిర్వహిస్తూ గుత్తేదారు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. మురికి కాలువలో ప్రవహించిన నీటితోనే కాంక్రీటు వేయటం, ఫ్లై యాష్ సిమెంటుతో నిర్మాణాలు చేపట్ట టం చూస్తుంటే నాణ్యతలు ఏ మేర ఉంటాయో అర్థ మవుతుంది. కనీసం ఇంజనీరింగ్ సిబ్బంది పరివేక్షణ లేకుండా కాంక్రీట్ డ్రైను నిర్మాణాలు చేపడుతున్నప్ప టికీ కనీస అధికారులు నోరు మెదపకపోవడం ఆంత ర్యం ఏమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారం తమ చేతిలో ఉందని ఇష్టారీతిన గుత్తేదారు పనులు నిర్వహిస్తున్నారు అన్న విమర్శలు ఉన్నాయి. అధికా రుల నిర్లక్ష్యం పాలకుల మెతక వైఖరి వెరసి గుత్తేదా రుకు ఆయుధాలుగా కనిపిస్తున్నాయని దీంతో ఇష్టా రీతిన పనులు చేపడుతున్నారన్న విమర్శలు లేకపో లేదు. ఆముదాలవలస పురపాలక సంఘ పరిధిలోని పూజారిపేట నుంచి ఎమ్మార్వో ఆఫీస్ పక్కగా 15వ ఆర్థిక సంఘం 18.5 లక్షలతో సుమారు 195 మీటర్ల డ్రైనేజీ నిర్మాణానికి అగ్రిమెంట్ కుదుర్చుకున్న గుత్తే దారు ఆ పనులు నాణ్యతలకు విరుద్ధంగా నిర్వహి స్తున్న తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

మురికి కాలువ నీటితోనే కాంక్రీట్ పనులు...

మురికి కాలువ నిర్మిస్తున్న సమయంలో అటువైపుగా వచ్చే నీటిని పక్కదారిగా పెట్టి ఆ మురుగు నీటితోనే కాంక్రీట్ మిక్సింగ్ చేస్తూ డ్రైనేజ్ నిర్మిస్తున్నారు. అంతే కాకుండా ఫ్లై యాష్ సిమెంటుతో నిర్మాణం చేపడుతు న్న కనీసం అధికారులు కన్నెత్తి చూడలేని ధృతరాష్ట్ర పాలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఫ్లై యాష్ బేస్డ్ పస్లోనా సిమెంట్ షెట్టినాడ్కి సంబంధించి సిమెంటును వాడు తున్న ఇంజనీరింగ్ అధికారులు కనీసం చర్యలు చేప ట్టకపోవడం విడ్డూరం. దీంతో కాంక్రీట్ నిర్మాణాలు ఎం 15 గ్రేడ్ ఎలా చేరుకుంటుందో అధికారులకు ఎరుక. అంచనాలు రూపొందించే సమయంలో ఎం 35 గ్రేడ్ వాడుతున్నట్లు రికార్డులు సృష్టించి ఫ్లైయాస్ సిమెంట్తో నిర్మాణాలు చేపడుతుంటే వీటికి నాణ్యత లు కని పించవా అని పలువురు విమర్శిస్తున్నారు.

పట్టించుకోని అధికారులు...

పట్టణంలో జరుగుతున్న సిమెంట్ పనులలో నాణ్యతలు లేకపోయినప్పటికీ అధికారులు కనీసం కన్నీటి చూడటం లేదు అన్న విమర్శలు ఉన్నాయి. అధికార పార్టీ అండతో పనులు చేసి ఎక్కించుకున్న గుత్తేదారు వేరొకరికి వాటిని అప్పగించి పనులు జరిపిస్తున్నారని తెలిసింది. గతంలోనూ ఆ బినామీ కాంట్రాక్టర్ తనకు జెసిబిలు ఉన్నాయి. డ్రైనేజీ సిల్ట్ తొలగిస్తానని తూతూ మంత్రం పనులు చేసి బిల్లులు పొందాలన్న విమ ర్శలు ఉన్నాయి. ఇప్పుడు కూడా పట్టణంలో జరుగు తున్న పనుల్లో సగానికి పైగా పనులు బినామీ కాంట్రా క్టర్ చేస్తున్నాడని తెలిసింది. గుత్తేదారు మాత్రం ఇవేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు లేకపో లే దు. కనీస నాణ్యతలేని సిమెంట్ వాడకమే కాకుండా అనేక కాలుష్య కారకాలు ఉన్న మురికి నీటితో కాంక్రీట్ మిక్స్ చేసి వినియోగించటం వలన నాణ్యతలు ఏమే రకు ఉంటాయో అవగతం అవుతుంది. ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తుంటే వాటిని ఇలా దుర్వినియోగం చేస్తూ అవినీ తికి పాల్పడుతున్న కొంతమందిపై పరిశీలన చేసి చర్య లు చేపట్టవలసిన అవసరం ఉంది. లేకుంటే ప్రజాధనం వృధాగా పోతుంది అంతేకాకుండా ప్రభుత్వ ఆశయం నెరవేరదు. ఇప్పటికైనా అధికారులు పనులపై దృష్టి సారించి నాణ్యతలకు లోపం లేకుండా చర్యలు చేప ట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

ఇష్టారాజ్యంగా హోటల్స్ నడుపుతున్న నిర్వాహకులు..

- అన్నంలో పురుగులు.. పుచ్చిపోయిన కూరగాయలతో కూరలు..

- పరిశుభ్రత లేక కప్పు కొడుతున్న హెూటల్స్..

ఒక్కొక్క హెూటల్లో ఒక్కొక్క రేటు..

- పట్టించుకోని సంబంధిత అధికారులు..

విశాలాంధ్ర - పలాస - మందస : పలాస అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ తో పాటు పలాస,మందస,వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో ఉన్న భోజనం, టిఫిన్ హెూటల్ లలో నిబంధనలకు విరుద్ధంగా యజమానులు నడుపుతున్నారు. హెూటల్ ల పరిశుభ్రతను యజమానులు పూర్తిగా పట్టించుకోవడం లేదు. వీరి హెూటల్లు తనిఖీలు ఉండవు. మౌలిక సదుపాయాలు అసలే ఉండవు. భోజనం రేట్లు బోర్డులు ముచ్చుకైనా కనిపించదు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వండిందే.. వడ్డించినదే.. తినండి అన్న చందంగా హెూటల్స్ పరిస్థితి తయారయ్యాయి. మార్కెట్లలో పుచ్చిపోయిన కూరగాయలు అక్కడక్కడ జరుగుతున్న సంతల్లో సాయంత్రం వేళల్లో వ్యాపారుల వద్ద మిగిలిపోయిన నాసిరకం కూరగాయలు హెూటల్స్ యజమానులు కొనుగోలు చేస్తూ కూరలు వండుతున్నారు.నాసిరకమైన పనికిరాని సామాన్లు కొనుగోలు చేసి వినియోగిస్తున్నారు.చనిపోయిన మేకలు కోడి మాంసాలతో పాటు నిల్వ ఉన్న చేపలు చికెన్ మటన్లు వండుతూ అమ్మకాలు చేస్తున్నారు. ఇస్తరాకులు అరిటాకులు పేపర్ ప్లేట్లలో భోజనాలు ఇవ్వకుండా ఈ ఆకులకు డబ్బులు వెచ్చించాలన్న ఆలోచనతో కాలం చెల్లిన స్టీల్ గ్లాసులు స్టీల్ ప్లేట్లు వినియోగదారులకు అందించి భోజనాలు పెడుతున్నారు. పరిశుభ్రంగా ఉండవు.. కాలం చెల్లినవి దశాబ్దాలు తరబడి వాడుతున్న పరికరాలే వాడుతున్నారు. నాసిరకం బియ్యంతో అన్నం వండుతున్నారు. బియ్యంలో పురుగులు ఉంటున్నాయి. ఈ పురుగులతోనే అన్నం వండుతున్నారు. నిబంధనలకు భిన్నంగా భోజనం హెూటల్ లో నడుపుతున్నప్పటికీ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఉన్నప్పటికీ చర్యలు లేవు. ఒక్కొక్క హెూటల్లో ఒక్కొక్క రేటును యజమానులు ఇష్టారాజ్యంగా నిర్ణయిస్తున్నారు. హెూటల్ లో పనిచేస్తున్న కూలీలకు సక్రమంగా జీతాలు కూడా చెల్లింపులు చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. మటన్ చికెన్ నీటి చేప ఫ్రిజ్జుల్లో వారాల తరబడి నిల్వలు చేస్తున్నారు. నాసిరకమైన భోజనాలు హెూటల్స్ లో పెట్టి దండిగా సొమ్ములు గడిస్తున్నారు.అడిగే నాధుడు లేకపోవడంతో పాటు అధికారులు తనిఖీలు లేకపోవడంతో వారిదే రాజ్యంగా మారింది. హెూటల్ భోజనాలు రేట్లు గాని చికెన్ మటన్ చేప రేట్లు గాని ఈ హెూటల్స్ లో ఉండవు. హెూటల్స్ యజమానులు చెప్పిన రేటు వినియోగదారులు చెల్లింపులు చేయాల్సిందే. పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో గల కొన్ని హెూటల్స్ లో పాచి పోయిన బిర్యాని అమ్మకాలు చేస్తుంటారు. ఇటీవల కేటి రోడ్ లో గల ఒక హెూటల్లో జనసేన కు చెందిన నాయకుడు బిరియాని ఆర్డర్ ఇస్తే పాచిపోయిన బిర్యాని ఇవ్వడంతో ఆయన ఖంగు తిన్నారు. ఈ విషయమై సామాజిక మాధ్యమంలో ఆ హెూటల్ పరిస్థితిని ప్రజలకు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని తనిఖీలు నిర్వహించాలని నాణ్యమైన భోజనాలు హెూటల్స్ లో దొరికే విధంగా చర్యలు చేపట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

ముగిసిన అధ్యాపక నైపుణ్యాభివృద్ధి శిక్షణ

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలోని ఐతం కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన ఏడు రోజుల అధ్యాపక నైపుణ్యా భివృద్ధి శిక్షణా కార్యక్రమం శనివారంతో ముగిసిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమం కొత్త వ్యాపార ప్రారంభాలు, మరియు మేధోసంపత్తి హక్కులు మీద ప్రత్యేక దృష్టితో నిర్వహించబడిందని ఆయన తెలిపారు. ఈ శిక్షణను జాతీయ సాంకేతిక ఉపాధ్యాయ పరిశోధన శిక్షణా సంస్థ చండీగఢ్ మరియు ఐతం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్తంగా నిర్వహించాయని అన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ నేటి సాంకేతిక ప్రపంచంలో కొత్త వ్యాపార ఆలోచనలు, సృజనాత్మక ఆవిష్కరణలు, మేధోసంపత్తి రక్షణ హక్కులు వంటి రంగాలలో అధ్యాపకులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో కొత్త వ్యాపార పర్యావరణం, ఆవిష్కరణ దశలు,ఆలోచన రూపకల్పన, పేటెంట్ల నమోదు విధానం,ప్రచార చిహ్నాలు, ప్రతికృతి హక్కులు, మేధోసంపత్తి చట్టాలు వంటి అంశాలపై నిపుణులు విశదీకరించారు. ఈ శిక్షణకు సమన్వయకర్తగా డా. పి. శివసంకరరాజు, సహసమన్వయకర్తగా ఆర్. పవన్ కుమార్ లు వ్యవహరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఎఎస్. శ్రీనివాసరావు, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. పి. శ్రీహరి, పరిశోధన, అభివృద్ధి విభాగ డీన్ డా.డి.శ్రీరాములు, బోదనా సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ గ్రామంలో స్వచ్ఛంద్ర స్వర్ణ ఆంధ్రను పాటించాలి

విశాలాంధ్ర - హిరమండలం : ప్రతీ గ్రామం ను స్వచ్ఛంద్ర స్వర్ణ ఆంధ్రను చేయాలనీ ఎంపీపీ ప్రతీనిదిటి తిరుపతి రావు, ఎంపీడీఓ ఆర్.కాళీప్రసాద్‌రావు, తహసీల్దార్ ఎన్ని జోగారావులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రం హిరమండలం మేజర్ పంచాయతీ లోని ఏబీ రహదారి గుండా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణఆంధ్ర కార్యక్రమం అధికారులు ప్రజా ప్రతినిధులు వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని చెత్త ను పంచాయతీ చెత్త వాహనం నకు అందజేయాలనీ పిలుపునిచ్చారు చెత్త డ్రైనేజీ లోకి వెయ్యవద్దని స్వచ్ఛంద్ర కు సహకరించాలని పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం గా జీవించడం సాధ్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిరమండలం పట్టణ టీడీపీ అధ్యక్షులు డా. పోతు రాజు శ్రీధర్, పంచాయతీ ఈఓ మూల భాస్కర్ రావు, ఎంపీటీసీ తట్ల శంకర్ రావు, వైతవిటయ్య, వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. హిరమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మరియు సంబంధిత గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలోవైద్యా ధికారులు డా.గౌతమీ, డా.పీ.సాయికుమార్, ఆయుర్వేదవైద్య అధికారి డా.. రాధికా పీహెచ్ఎన్ ఆర్ ఆదిలక్ష్మి, హెచ్‌వి - రోజా రమణి, హెచ్‌ఏలు గార రామారావు, విఎంవి రాజు, ఎంఎల్ హెచ్‌పీలు కవితపానిగ్రహీ, దేవిక,బి జ్యోతి, ఏఎన్ఎంలు రామాబాయి, ఎల్ దమయంతి.బి రత్న కుమారి ఆర్. రేవతి, మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం: ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా

విశాలాంధ్ర - మెలియాపుట్టి : గ్రామాలలో ప్రతి ఒక్కరం మొక్కలు నాటి వాటిని సంరక్షించి వాతావరణ సమతుల్యాన్ని పాటిద్దాం అని ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా అన్నారు. స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మెలియాపుట్టి మండలంలో గల నడసంద్ర గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, గ్రామాలలో బహిరంగ మలమూత్ర విసర్జనలు నిరోధించాలని, బాలికల విద్యను ప్రోత్సహించాలని, పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెరిగేందుకు కృషి చేయాలని వివిధ నినాదాలతో గ్రామంలో ర్యాలీ చేస్తూ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండగ తో పాటు కోసమాల పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహన్ రావు, నడసంద్ర సర్పంచ్ ప్రతినిధి సంతోష్ మజ్జి, ఎంఈఓ లు దేవేంద్రరావు పద్మనాభం, ఏఈ గణేష్, ఏపీవో రవి, ఏపిఎం త్రినాధమ్మ, బిటి నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మాతృమూర్తుల సహకారంతో ప్లాస్టిక్ నిర్మూలన

విశాలాంధ్ర - కవిటి : మాతృమూర్తుల సహకారంతోనే ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించగలమని తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షురాలు సూర్ని మోహినమ్మ,ముఖ్య వక్త, మహిళా పోలీస్ ఇంటినుక కవిత అన్నారు. ఈ మేరకు శనివారం భారతీయ విద్యాకేంద్రం వారి ఆర్షా విజ్ఞాన భారతి పాఠశాల కవిటి కొత్తూరు వారి ఆధ్వర్యంలో కొత్తపాలెంలో మాతృమూర్తుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృమూర్తులకు ప్లాస్టిక్ వలన కలిగే అనార్థాలను వివరించారు. మహిళలు ద్వారానే ఈ ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యమని తెలిపారు. ఈ క్యార్యక్రమంలో కొత్తపాలెం మాతృమూర్తులు శిరీష, సుహాసిని, మాదికమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళిలో నేటి నుంచి ఉచిత యోగ శిక్షణ

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : నటరాజ్ యోగా సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక బ్రాడ్లా స్కూల్ అవరణలో ఆదివారం నుంచి ఉచిత యోగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని యోగ సొసైటీ సభ్యులు మద్ది రామారావు శనివారం తెలిపారు. యోగా ఇనస్ట్రక్టర్ స్వామినాయుడు భోధన , పర్యవేక్షణలో సంపూర్ణ ఉచిత యోగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతీ రోజు ఉదయం 5.45 నుంచి 7 గంటలవరకు 15 రోజులు పాటు ఈ శిక్షణ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. త